క్లుప్తంగా

నేడు పని చేయనున్న క్యాష్ కౌంటర్లు

నెహ్రూనగర్: పన్ను చెల్లింపుదార్లకు వీలుగా ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ నగర పాలక సంస్థ క్యాష్ కౌంటర్లు యథావిధిగానే పని చేస్తాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి శని వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ కూడా ప్రకటించింద ని, నగర ప్రజలు ఈ నెలాఖరులోపు ఆస్తి, ఖాళీ స్థల పన్నుల్ని పూర్తిగా చెల్లించి రాయితీని పొం దాలని సూచించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయం ల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్దపలకలూరు రోడ్డులోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్డులోని 148 వార్డు సచివాలయాల్లో కూడా క్యాష్ కౌం టర్లు ఉదయం 8 నుంచి సాయంత్రం 8 గం టల వరకు పని చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



నెహ్రూనగర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పుర స్కరించుకుని మసీదుల వద్ద ప్రత్యేక పారి శుద్ధ్య పనులతో పాటు పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు తీసుకోవాలని డెప్యూటీ మేయర్ షేక్ సజీల కోరారు. ఈ మేరకు శని వారం మేయర్ కావటిని ఆయన చాంబర్‌లో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా డెప్యూటీ మేయర్ మాట్లాడుతూ మసీ దుల వద్ద వీధి దీపాల సమస్య లేకుండా కోరారు. ఉదయం 3 గంటల నుంచి సెహరి చేస్తున్న క్రమంలో హలీం పాయింట్లు 24 గం టలు నిర్వహించుకునేందుకు పర్మిషన్లు ఇప్పిం చాలని విజ్ఞప్తి చేశారు.

నేడు ధర్మ చైతన్య సాహితీ సభ

పాత గుంటూరు: రవీంద్రనగర్ నాలుగో లైనులోని కుర్తాళ శ్రీసిద్ధేశ్వరీపీఠ మంత్రాశ్రమం లో కుర్తాళం శంకరాచార్య జగద్గురు శ్రీ సిద్ధేశ్వ రానంద భారతీ మహాస్వామి 87వ వసం తోత్సవంలో భాగంగా ఆదివారం ధర్మ చైతన్య సాహితీ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి. హైమానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే సభకు శ్రీ నరసింహానంద భారతీస్వామి అధ్య క్షత వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి పాల్గొని అనుగ్రహభాషణం చేస్తారని తెలిపారు. అనం తరం సాహితీ గోష్టిలో అనేక మంది కవిపండి తులు పాల్గొంటారని వెల్లడించారు.

ఆకట్టుకున్న వాద్య సంగీత కచేరీ



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంక టేశ్వరస్వామి దేవస్థానంలోని అన్నమయ్య కళావేదికపై డాక్టర్ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వాద్య సంగీత కచేరీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. కార్యక్ర మానికి ఆలయ సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల విద్యార్థులు వయోలిన్ వాద్య విభావరి ఆకట్టుకుంది. అనంతరం పారుపల్లి ఇబానన్‌మాండలిన్‌పై, పారుపల్లి ప్రభవన్ వేణువుపై కర్ణాటక సంగీత శైలిలో పలు త్యాగరాజ, అన్నమయ్య కీర్తనల్ని పలికిం చారు. నృత్య పాఠశాల కూచిపూడి నృత్య అధ్యాపకుడు బి. సురేష్‌బాబు మృదంగంపై, డోలు అధ్యాపకుడు ఎం. హరిబాబు ఘటంపై సహకరించి కచేరీని రక్తికట్టించారు. కార్యక్రమా ల్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. హరిబాబు పర్య వేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుంటూరు రూరల్: లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా ఇద్ద రికి స్వల్ప గాయాలైన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన చర ణ్‌సాహో (30) తన ద్విచక్ర వాహనంపై ఇద్దరు స్నేహితులతో కలిసి గుంటూరు నగరంలోకి వెళుతున్నాడు. అదే సమయంలో మిర్చి యార్డు సమీపంలోని సుబ్బారెడ్డినగర్ వద్ద లారీలోని మిర్చిలోడును దించుకుని డ్రైవర్ వాహనాన్ని రివర్స్ చేసుకుంటున్నాడు. వేగంగా వచ్చి ద్విచక్ర వాహనం రివర్స్ చేసుకుంటున్న లారీని వెనుకభా గంలో ఢీకొంది. ప్రమాదంలో చరణ్ అక్కడి కక్కడే మృతి చెందాడు. గాయపడిన మరో ఇద్ద రిని 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నల్లపాడు పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం జీజీహెచ్ తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

రేపు ఆసరా సంబరాలు

గుంటూరు రూరల్: నగరంలోని గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను నిర్వహిం చనున్నట్లు ఎంపీడీవో శోభారాణి తెలిపారు. వేడుకల్లో ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.

మూర్ఛ.. ఆందోళన వద్దు!

- మందులతో నయం చేయవచ్చు
- వ్యాధి నివారణకు ఆధునిక శస్త్ర చికిత్సలు
- రేపు ఎపిలెప్సిడే


గుంటూరు మెడికల్: మూర్ఛ వ్యాధి సోకితే ఓ పట్టాన వదలదనే అపోహ ప్రజల్లో ఉంది. సోకితే జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుందని అనేక మంది భావిస్తుంటారు. నేడు వైద్య రంగం అభివృద్ధి చెందడంతో ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించే ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చాయి. వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2008 నుంచి ఏటా మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా ఎపిలెప్సి డే (ఫిట్స్) నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం

మూర్ఛ అంటే ?

మెదడులో ఉన్న న్యూరాన్‌లకు విద్యుత్ ఆవేశం ఎక్కువైనప్పుడు బయట కనిపించే లక్షణాలనే ఫిట్స్ అంటారు. ఇది వచ్చినప్పుడు కాళ్లు, చేతులు కొట్టుకుని పడిపోతారు. కొంతమందిలో నాలుక కొరుక్కోవడం, నోటి నుంచి నురగ కారడం గమ నించవచ్చు. ఫిట్స్ ఎక్కువ సమయం ఉంటే మనిషి దేహం నీలం రంగుగా మారి ప్రాణా పాయస్థితికి చేరుకోవచ్చు.

కారణాలు

మెదడులో ఇన్‌ఫెక్షన్లు, గడ్డలు, తలకు గాయాలు, బ్రెయిన్ స్ట్రోక్స్, మెదడులో రక్తనాళాలు ఉబ్బడం, పుట్టుకతో వచ్చే జన్యుపరమైన సమస్యల వల్ల వ్యాధి వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో, పెద్దవాళ్ల లోనూ వస్తుంది. గొంతు, చెవిలో ఇన్‌ఫెక్షన్స్ వల్ల



ఎపిలెప్సి డే పోస్టర్

చిన్నారుల్లో వచ్చే అవకాశం ఉంది. స్త్రీలు ప్రసవ సమయంలో కొన్ని రకాల చికిత్స విధానాలు పాటిం చకపోవడం వల్ల, టీబీ, హెచ్ఐవీ, మెదడువాపు జబ్బుల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్‌ల వల్ల ఫిట్స్ కేసులు దేశంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. జిల్లాలో 25 మంది న్యూరాలజిస్టులు ఉన్నారు. ఒక్కో వైద్యుడి వద్ద వారంలో 20 నుంచి 40 మంది ఫిట్స్ సమస్యలతో చికిత్స పొందుతున్నారు.

ఆధునిక వైద్యసేవలు



నేడు వ్యాధిని నయం చేసే ఆధునిక వైద్య సౌక ర్యాలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి ఉన్నప్పటికీ పిల్లలు సాధారణంగానే పుడతారు. భయపడాల్సిన పని లేదు. ఒకవేళ పిల్లల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నరాల వ్యాధి నిపు ణుల్ని సంప్రదించడం వల్ల వారు త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంది. ఇప్పుడు ఆధునిక వైద్యం అందుబాటులో ఉంది.

– డాక్టర్ చదలవాడ అమూల్య, న్యూరాలజిస్ట్

డ్రైవింగ్ చేయకూడదు



ఫిట్స్ వచ్చినప్పుడు రోగి చేతిలో తాళాలు పెట్ట టం, నోట్లో నీళ్లు పోయడం, గిల్లడం, కాల్చడం యకూడదు. మూర్ఛ వచ్చిన వ్యక్తి మెలికలు తిరుగుతూ ఉంటే ఆపకూడదు. ఫిట్స్ రెండు నుంచి మూడు నిమిషాలు పాటు ఉం డి అవే తగ్గిపోతాయి. అంతకుమించి ఎక్కువసేపు ఉంటే వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. వ్యాధి ఉన్న వారు స్విమ్మింగ్, డ్రైవింగ్ చేయకూడదు. ప్రమాదకర మెషిన్ల వద్ద పని చేయకూడదు.

–డాక్టర్ చక్కా శివరామకృష్ణ, సీనియర్ న్యూరాలజిస్ట్, గుంటూరు

ఆపరేషన్‌తో నయం చేయవచ్చు



వ్యాధిని నయం చేసేందుకు ఆపరేషన్లు నేడు అం దుబాటులో ఉన్నాయి. ఆపరేషన్ వల్ల నూటికి 90 శాతం ఫిట్స్ తిరిగి రావు. మందులు వాడాల్సిన అవసరం కూడా ఉండదు. 'యాంటీరియర్ టెంప రల్ లోబెక్టమి అండ్ ఎమిగ్డలా హిపో క్యాంపెక్టమి' అనే ఆపరేషన్ చేసి పలువురిని ఫిట్స్ నుంచి విముక్తి చేశాం. రోగులు ఆందోళన చెందాల్సిన పని లేదు.

– డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యూరో సర్జన్

అర్థం కాని భాషలో బడ్జెట్

- అంచనాలు, జమలు తప్పులతడకగా ఉన్నాయని సభ్యుల ఆరోపణ
- హోర్డింగ్స్ బకాయిలపై అధికారుల నిర్లక్ష్యం
- కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ సభ్యుల ఆందోళన



బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ 2023–24 వార్షిక బడ్జెట్ సమావేశం శనివారం నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. అధికారుల అంచనాలు, జమలు, నిల్వలు, ఖర్చులు తయారీ తప్పులు తడకగా ఉన్నాయంటూ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. అసలు అర్థం కాని బాషలో బడ్జెట్ ఉందని.. ఏదో వచ్చాం.. వెళుతున్నామన్నట్లు ఉందంటూ ధ్వజమె త్తారు. చివరకు సభ్యులు చేసిన సవరణలు, సూచ నలు పరిశీలించి రూ.1377.53 కోట్లతో బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. కార్పొరేటర్లు అచ్చాల వెంకట రెడ్డి, వెంకటకృష్ణ, ఖాజా మొహీద్దిన్ చిష్టి మాట్లా డుతూ కౌన్సిల్ ఏర్పడి రెండేళ్లు పూర్తయినప్పటికీ కార్పొరేటర్లకు ఇప్పటికి కనీస గౌరవం అధికారులు ఇవ్వడం లేదంటూ సభ్యులు వాపోయారు. బడ్జెట్ అంచనాలు, ఖర్చులు, జమలు తప్పులుతడకగా ఉన్నాయని ఆరోపించారు.

ఇష్టానుసారంగా రోడ్లు తవ్వేస్తున్నారు

నగరంలో ప్రైవేటు టెలికం సంస్థలు ఇష్టానుసారం గా రోడ్లును తవ్వేస్తున్నాయని, దీనివల్ల తాగునీటి పైపులైనుకు కూడా లీకులు ఏర్పడుతున్నాయని కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), సం కూరి శ్రీనివాసరావు, షేక్ మీరవాలి, ఇతర సభ్యులు ప్రస్తావించడంతో మేయర్ కలగజే సుకున్నారు. రోడ్లు తవ్వేడప్పుడు ఇంజినీరింగ్ అధి కారులు పర్యవేక్షణ తప్పనిసరిగా చేయాలని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంజినీరిం గ్ అధికారుల్ని ఆదేశించారు.

స్ట్రీట్ వెండింగ్ కింద రోడ్డు అమ్మకం

లక్ష్మీపురం రిలయన్స్ వద్ద రోడ్డు మీద బండి పెట్టుకునేందుకు ఒక మహిళకు ఓ స్ట్రీట్ వెండింగ్ వ్యాపారి రూ.లక్షన్నర ఇచ్చాడని, అది చాలదంటూ నెలకు రూ.6వేలు సదరు మహిళకు అద్దె చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారని కార్పొరేటర్ ఈచం పాటి వెంకటకృష్ణ ఆరోపించారు. తన వద్ద ఉన్న ఆధారాల్ని ఆయన కౌన్సిల్ ముందు ఉంచారు. స్ట్రీట్ వెండింగ్ పాలసీ వల్ల కార్పొరేషన్‌కు నష్టమే తప్పా ఎటువంటి ఆదాయం లేదని తెలిపారు. కార్పొరేషన్ నెలకు ఇంతని వసూలు చేస్తే కాసింత ఆదాయం సమకూరుతుందని సూచించారు. రోడ్లు ఆక్రమించుకుని విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్న వారిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారుల్ని మేయర్ ఆదేశించారు.

స్పందించని అధికారులు

రంజాన్ మాసం ప్రారంభం కావడంతో మసీదుల వద్ద వీధి దీపాలు వేయించాలని కోరినా స్పందన లేదని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్పొరేటర్లు షేక్ మీరావలి, మొహమూద్, ఖాజామొహీద్దిన్ చిష్టీ, బూసి రాజలత వాపో యారు. ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఎప్పుడూ ఫోన్ చేసిన మీటింగ్‌లో ఉన్నామంటూ పెట్టేస్తున్నారంటూ ఆరోపించారు.

కోట్ల రూపాయల్లో హోర్డింగ్ బకాయిలు

హోర్డింగ్స్ బకాయిలు కోట్ల రూపాయల్లో ఉన్న ప్పటికీ అధికారులు వసూలు చేయడం లేదంటూ కార్పొరేటర్లు వెంకటకృష్ణ, వెంకటరెడ్డి, షేక్ రోషన్ ఆరోపించారు. పాత బకాయిలు కూడా వసూలు చేశామంటూ డెప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య వివర ణకు కార్పొరేటర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ గతం లో చేసిన వాటిని కాకుండా ప్రస్తుతం చేయాల్సిన వాటి గురించి చెప్పాలని డిమాండ్ చేశారు. బకా యిలు వసూలు చేయాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లు ఏ విధం గా వసూలు చేస్తున్నారు..ఎంత వసూలు చేశారు.. అసలు ఎన్ని లైసెన్స్‌లు ఇచ్చారు అని సభ్యులు అడి గిన ప్రశ్నకు ప్రజారోగ్యధికారుల వద్ద సమాధానం లేకపోవడం గమనార్హం.

ఎస్సీ హోదాపై దళిత క్రైస్తవుల హర్షాతిరేకాలు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నెహ్రూనగర్: దళిత క్రైస్తవులకు సీఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఎస్సీ హోదా కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం సాహసోపేత మైన నిర్ణయమని ఇద్వా (ఐడియల్ దళిత్ ఉమెన్ అసోసియేషన్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్ల మూడి రాజసుందరబాబు పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద సీఎం నిర్ణయాన్ని హర్షిస్తూ శనివారం ఆయన చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజసుందరబాబు మాట్లాడుతూ గత ఏబై ఏళ్లుగా దళిత క్రైస్తవులు మత స్వేచ్ఛ కోల్పోయి ఎస్సీ హోదాపై పలు అగచాట్లకి గురవుతున్నారన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా పలు ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు చేస్తున్నప్పటికీ కేంద్రం నిరంకుశత్వంగా వ్యవహరిస్తూ దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తోం దని ధ్వజమెత్తారు. దళితులు వేరే మతం స్వీకరించి నప్పటికీ వారిపై అంటరానితనం, దారిద్ర్యం, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని తెలి పారు. నేడు వారికి ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీ తీర్మానం చేయడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో కూడా ఈ కేసు విషయంలో ఇంప్లీడ్ అవుతూ నిర్ణయించ డంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం వై.ఎస్. జగన్‌కు దళిత క్రైస్తవులంతా రుణపడి ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయ కులు తిప్పాబత్తిని గోవింద్, కందుల దీనమణి రాజు, మార్తమ్మ, సువార్తమ్మ, అలేఖ్య, జ్ఞానమ్మ పాల్గొన్నారు

సీఎం నిర్ణయం భేష్

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పం పడం హర్షణీయమని, సీఎం వై.ఎస్. జగన్‌కు దళిత క్రైస్తవులంతా రుణపడి ఉంటామని ఏపీబీసీ(ఆంధ్రప్ర దేశ్ బిషప్ కౌన్సిల్) చైర్మన్ యలమంచిలి ప్రవీణ్ తెలిపారు. పట్టాభిపురంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతం స్వీకరిస్తే రిజర్వేషన్ ఫలాలన్నింటిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గత కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, నేడు సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దళితుల పక్షాన నిలబడి వారికి ఎస్సీ హోదా కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీబీసీ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు, విక్టర్ పాల్, షాలేం రాజు, పి. గిద్యోను, ఎలీషా, జాన్‌మోహన్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

గుంటూరు ఈస్ట్: బాలిక అదృశ్యంపై నగరం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసరా వుపేటకు చెందిన ఓ కుటుంబానికి చెందిన 17 సంవత్సరాల బాలిక శనివారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికిన కుటుంబ సభ్యులు కనిపించ కుండా పోయినట్లు నిర్ధారించుకుని పోలీసు లకు ఫిర్యాదు చేశారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్టు

పెదకాకాని: కర్ణాటక నుంచి అక్రమంగా తర లించిన మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు గుంటూరు ఎస్ఈబీ సీఐ ఎం.రమేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. పెదకాకాని గ్రామానికి చెందిన గంటా రాజశేఖర్, ఫణికుమార్ బట్టల వ్యాపారం పేరుతో గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. గంటా ఫణికుమార్ కర్ణాటకలో ఉంటూ ట్రావెల్స్ బస్సులు, లారీల్లో దుస్తులు గుంటూరుకు ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ ఉంటాడు. అనుమానం రాకుండా దుస్తుల మధ్యలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాటిళ్లు ప్యాక్ చేసి పంపిస్తున్నాడు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో గతంలో రెండుసార్లు తనిఖీ చేశారు. అయిన ప్పటికీ ఎటువంటి ఆధారాలు లభించలేదు. ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రాత్రి ఎస్ఈబీ పోలీసులు ఓ వ్యక్తిని పెదకాకా నిలో గంటా రాజశేఖర్ ఇంటికి పంపించి క్వార్టర్ బాటిల్ మద్యం కొనుగోలు చేయించి అనంతరం దాడులు చేశారు. ఈ దాడుల్లో కర్ణా టక రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ వీఎస్ఓపీ బ్రాందీ 15 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి గంటా రాజశేఖర్ తమ్ముడు ఫణికుమార్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా పం పించిన మద్యం బాటిళ్లను ఓపెన్ చేసి మొత్తం ఒక పెద్ద ప్లాస్టిక్ క్యాన్‌లో నిల్వ చేయడం, థమ్స్అప్ ప్లాస్టిక్ బాటిళ్లు, ఏపీకి చెందిన ఖాళీ మద్యం బాటిళ్లలో నింపి అక్రమంగా అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించారు. అను మానం రాకుండా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్లాస్టిక్ బాటిళ్లను పసుపుల చావిడి మధ్య కాలి ్చవేసి ఉండటాన్ని పరిశీలించారు. అక్రమ మద్యం విక్రయిస్తున్న గంటా రాజశేఖర్, ఫణికు మార్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడు రాజ శేఖర్‌ను శనివారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఈబి సీఐ ఎం.రమేష్ తెలిపారు. ఫణికుమార్‌ను అరెస్టు చేయాల్సి ఉంది. ఎస్ఈబీ ఏఎస్పీ మహేష్ ఆదే శాల మేరకు నిర్వహించిన దాడుల్లో సీఐలు ఎం.రమేష్, టి.పెదనారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

కృషి, పట్టుదలలే విజయానికి సోపానాలు



సదస్సులో ప్రసంగిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ: కృషి, పట్టుదలలే విజయానికి సోపానాలనే వాస్తవాన్ని యువత గుర్తించాలని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మానవ వనరుల విభాగం ఆధ్వర్యం లో ' డైవర్సిటీ, ఈక్విటీ అండ్ ఇంక్లూషన్ ఎట్ వర్క్ ఫోర్స్' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వ హిస్తున్న జాతీయ సదస్సును శనివారం వీసీ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాల్ని నిర్దేశించుకుని వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని తెలి పారు. ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టప డేతత్వం ఉన్న వారు దేనిలోనైనా విజయం సాధించ గలుగుతారని పేర్కొన్నారు. కేవలం తొమ్మిదో తరగతి మాత్రమే చదివి నేడు రెండు వందల కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం చేస్తున్న లక్ష్మీ ప్రసన్న ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ బ్రహ్మానం దరెడ్డి జీవితం విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. చదువు లేదని కుంగిపోకుండా పట్టుదలతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని తెలిపారు. రాజమండ్రి ఓఎన్‌జీసీ మానవ వనరుల విభాగాధిపతి శ్రీరామ్‌న వేద్ కీలకోపన్యాసం చేస్తూ ఉద్యోగి ఉత్పాదకతను గరిష్ట స్థాయికి పెంపొందించేది మానవ వనరుల విభాగమేనని పేర్కొన్నారు. మానవ వనరుల నిర్వా హకులు సంస్థలోని ఉద్యోగుల్ని పర్యవేక్షించడంతో పాటు దానికి సంబంధించిన విధి విధానాలు, పద్ధతులు రూపొందిస్తారని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ బి నాగరాజు సదస్సు నిర్వహణ ఉద్దేశాన్ని వివరిం చారు. రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్. స్వరూపరాణి, శ్రీలక్ష్మీ ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. బ్రహ్మానందరెడ్డి, పలువురు పారిశ్రామికవేత్తలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై సమగ్ర అవగాహన అవసరం



గ్రూప్ -1 శిక్షణ అధికారులతో ఏఎస్పీ సుప్రజ

నగరంపాలెం: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం లోని స్పందన హాలులో శుక్రవారం 27 మంది గ్రూప్–1 శిక్షణ అధికారులకు శుక్రవారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుప్రజ పోలీసు శాఖలోని డీసీఆర్బీ, ఐటీకోర్, పీసీ ఆర్, వేలిముద్రలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ సీఐ బాలసుబ్రహ్మణ్యం, పీసీఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఏసురత్నం

పట్నంబజారు: విద్యార్థుల్ని ఆదుకునే దిశగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. నగరం లోని పట్టాభిపురం మున్సిపల్ హైస్కూలులో శని వారం జాయ్ మేకర్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 150 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షల వస్తువులు, ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యా విప్ల వాన్ని తీసుకొచ్చారన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక సౌకర్యాలు అందజేయడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయులు, జాయ్ మేకర్స్ చారిట బుల్ సభ్యులు మనోజ్, సుజిత్ పాల్గొన్నారు.

వ్యసనాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి

గుంటూరు మెడికల్: తాగుడు, మత్తు పదార్థాల వ్యసనంతో యువత జీవితాల్ని నాశనం చేసుకో వద్దని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆల్కహాల్ డ్రగ్ డీఅడిక్షన్ కేంద్రంలో శనివారం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై వలంటీర్లు, కౌన్సిలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలకు బానిస లైన అనేక మంది జీవితాల్ని నాశనం చేసుకొంటు న్నారన్నారు. యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఇతర రంగాల వైపు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ ఉమాజ్యోతి మాట్లాడుతూ మత్తు పదార్థాల వ్యసనం అనేది వ్యాధి లాంటిదని, దీనిపై అవగా హన లేకపోవడం వల్ల పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. ఆసుపత్రికి తీసుకుని వచ్చి కౌన్సెలింగ్ చేస్తే వ్యాధి నయం చేయ వచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యసన విమోచన కేంద్రాల్ని ప్రారంభించినట్లు వెల్లడిం చారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెం డర్స్ వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరె క్టర్ సువార్త మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదక ద్రవ్య వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడానికి వలంటీర్లు, కౌన్సిల ర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారంతా మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిం చాలని సూచించారు. కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయికి రణ్, డాక్టర్ ఫర్హాత్ సుల్తాన, ఎస్ఈబీ డీఎస్పీ కె.మ ణికంఠ, సీఐ కె.కర్ణ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి

నెహ్రూనగర్: వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు నిచ్చిన 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏసు బాబు మాదిగ కోరారు. నగరంలోని సంఘ కార్యా లయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకుండా మాదిగల్ని మోసం చేసిందని విమర్శించారు. ఢిల్లీలో తలపెట్టనున్న మహా ధర్నాను మాదిగలు జయప్రదం చేయాలని కోరారు.

వలంటీర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న 32 వార్డు వలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల్నిఆహ్వానిస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్‌తో పాటు 28–02–2023 నాటికి 18 ఏళ్లు నిండి 35 ఏళ్లు మించని వారు అర్హులని పేర్కొన్నారు. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ, 10వ తరగతి సర్టిఫికెట్‌లోని పుట్టిన తేదీ ఒకటై ఉండాలని సూచించారు. ఆధార్ కార్డు చిరునామా కూడా మున్సిపాలిటీ పరిధిలోనే ఉండాలన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 31న దరఖాస్తుల పరిశీ లన, ఏప్రిల్ 1 నుంచి 4న వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామని వివరించారు. ఏప్రిల్ 6 నుంచి విధుల్లోకి చేరాల్సి ఉంటుందని కమిషనర్ తెలియజేశారు.

హెచ్ఐవీ బాధితులకు అందుబాటులో ఆధునిక చికిత్స



డాక్టర్ రేవూరి హరికృష్ణ

గుంటూరు మెడికల్: హెచ్ఐవీ సోకిన వారు ఆందోళన చెందాల్సిన పని లేదని, నేడు ఆధునిక చికిత్స అందుబాటులోకి వచ్చిందని ఇన్‌ఫెక్షన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ రేవూరి హరికృష్ణ తెలిపారు. మందులతో పనిలేకుండా కేవలం ఇంజక్షన్‌లతో కట్టడి చేయవచ్చని చెప్పారు.స్థానిక కొత్తపేట గౌరీశంకర్ థియేటర్ రోడ్డులోని ధృతి హాస్పిటల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఐవీ చికిత్సలో లాంగ్ యాక్టింగ్ డ్రగ్స్ వచ్చా యన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ అనుమతి పొందిన ఇంజక్షన్లు నేడు మార్కెట్‌లోకి వచ్చాయని చెప్పారు. రెండు నెలలకొకసారి ఒకటి చేయించుకుంటే సరిపోతుం దని, బాధితులు ప్రతిరోజూ మందులు వాడాల్సిన అవసరం లేదని సూచిం చారు. తద్వారా ఆసుపత్రికి వెళ్లాల్సిన పని ఉండదని, మందుల ఖర్చు చాలా వరకు తగ్గుముఖం పడుతుందని చెప్పారు. కొద్దిరోజుల్లోనే ఆరునెలలకొ కసారి చేసుకునే ఇంజక్షన్లు కూడా అందు బాటులోకి వస్తున్నాయని, ఇది చాలా శుభ పరిణామమని డాక్టర్ హరికృష్ణ పేర్కొన్నారు. న్యూఢిల్లీ ద్వారకాలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు ఎయిడ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా నాలుగో జాతీయ సదస్సు నిర్వహించారన్నారు. దీనికి ఏపీ నుంచి తాను హాజరై హెచ్ఐవీ బాధితులకు వచ్చిన ఆధునిక చికిత్సల గురించి వివరించినట్లు తెలిపారు.

ప్రజ్ఞా వికాస పరీక్షలో కుసుమకుమారికి ప్రథమ స్థానం



గుంటూరు ఎడ్యుకేషన్: ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఎస్. కుసుమ కుమారి ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్, జనవిజ్ఞానవే దిక సంయుక్తంగా ఇటీవల నిర్వహించిన ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్షలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల డైరె క్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో శనివారం జరిగిన అభి నందన కార్యక్రమంలో విద్యార్థినికి సర్టిఫికెట్, జ్ఞాపిక అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు, ఇన్‌చార్జ్ ఎం. విలియమ్స్, ఎస్ఎఫ్ఐ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.